


బుచ్చిబాబు వీధిన నడుస్తున్నాడు. చావిడి దాటి మెట్ల బజారుకొచ్చాడు. రాంపండు ఇంటి ముందుకొచ్చి ఆగాడు. తలుపులు మూసి ఉన్నాయి.గడప ముందు కళాపీ చల్లి ముగ్గకర్ర లేసినట్టు కనిపించింది. మరి రాంపండు ఎక్కడికెళ్ళి ఉంటాడు? ఇంట్లో ఉంటే తలుపులు బార్లా తీసి ఉంటాయి గదా! అనుకొని నడిచాడు.

పదడుగులు వేశాక —రచ్చబండ కనిపించింది. దాన్ని చలవ పందిరిగా చేసిన రాగిచెట్టూ. బుచ్చిబాబు ఆగాడు. ఈయన తాతగారే కట్టించాడీ రచ్చబండను. అప్పుడు వేసిందే రాగిచెట్టూను. పల్లెకున్న అన్ని సమస్యలనూ అక్కడే పరిష్కరించేవారు. అన్ని కులాల పెద్దలూ అక్కడకు చేరేవారు. అందరి సమక్షాన, మంచిచెడులు

మాటాడుకునేవారు. తాతగారి తరువాత నాన్న గారు. బుచ్చిబాబుకీ అవకాశం రాలేదు. పంచాయతీ రాజ్యమొచ్చాక. జనంతో ఎన్నిక కాబడిన సర్పంచు —ఊరికి పెద్దోడయినాడు. అనువంశకంగా వచ్చే పెద్దరికం ఆగింది. తాత తండ్రుల ప్రతిష్ఠను నిలుపుకునేందుకుగాను ఎన్నికలలో నిల్చున్నాడు బుచ్చిబాబు, రెండంటే రెండు వోట్ల తేడాతో ఓడిపోయాడు. అది మొదలు ఆ రచ్చబండేపు రావాలన్నా ఎందుకో సిగ్గనిపించేది. మనస్సెలాగో అయ్యేది. రాంపండు చిన్ననాటి స్నేహితుడు కావడాన అతనికోసం రావాల్సి వచ్చినపుడు ఇది కనిపించేది. కనిపించాక మనస్సుకు ఇబ్బందనిపించేది. తండ్రి —తాతలూ వాళ్ళ పద్ధతీ —తానుగా కోలుపోయినదీ —తలలో తిరుగాడేది.

అడుగులు వడిగా పడినయి. ఇంతలో కూడలి దగ్గర జిందాబాద్, జై జై అన్న నినాదాలు వినిపించినయి. అటుగా చూశాడు. 'రాష్ట్ర యువ నేత' అని మైకులో చెపుతుంటే —పదిమంది పోరళ్ళు 'జిందాబాద్' అంటూ నడుస్తున్నారు. వారి వెనక రెండు జీపులు మెల్లిగా వస్తున్నయి. తెల్లటి గంజి బట్టలతో ఎర్రటి డప్పు కొట్టుకొని అరుస్తూ దగ్గరయ్యారు. వాళ్ళముందున్న బుర్రమీసాలోడొకడు అంకమ్మ బొట్టులాంటేంది నుదుట పెట్టుకొని హడావుడిగా పైకి చేతులూపుతూ కనిపించాడు. చిత్రమనిపించింది. అసలు వాని చేతుల ఊపుడు చూసేటందుకు మనుషులు లేరు. కాని చుట్టూరా ఉన్నోళ్ళు మాత్రం —మైకులో వాని పేరు చెప్పంగనే జిందాబాద్, జై జై అంటున్నారు. బెదిరిన బళ్ళ మందలా బాటంతా ..... వస్తున్న వాంళ్ళ తీరు చూసి ఎందుకైనా మంచిదని పక్కకు తప్పుకున్నాడు బుచ్చిబాబు. వాళ్ళను పోనిచ్చాక వెనక మిగిలినోడిని బుచ్చిబాబు ఆపి 'ఎవరాయన?' అనడిగాడు.

'ఈయన తెల్దా? ఎర్రిమొఖమా?' అన్నట్టు మాత్రం వాడు చూడలేదు. వానికి తమ నాయకుని సంగతి కొంత అంతుబట్టినట్టుంది.

'యువజన నేత —దేశయాత్ర జేస్తున్నడు. ఇప్పటికి మేం బయలుదేరి ఇరవై రోజులయింది'



తెలిసో తెలియకో ఒకసారి దొంగతనం చేసిన వ్యక్తి జీవితంలో పశ్చాత్తాపం ఎప్పుడో ఒకప్పుడు పడక తప్పదు అన్నాడు భర్తరామనాథం.

ఆమాట నిజమే మీహృదయాన్ని దొంగిలించిన నేరానికి నేనిప్పుడు పశ్చాత్తాప పడుతున్నాను కానీ లాభం ఏమిటి అంది భార్య ఆండాళ్ళు.

అన్నాడు ఆగి —నడకన కల్గిన రొప్పును కొంత తీర్చుకుంటూ!

'ఎందుకు' అనడిగిండు బుచ్చిబాబు.

తలమీద పిడుగు పడ్డట్టు ఉలిక్కిపడ్డాడు. ఏం జెప్పాల్నో బొత్తిగ తెలీక బిక్కమొఖమేసిండు. అయినా పాపం వానికెట్టా తెలుస్తది? బువ్వా —మందూ, సిగరెట్లు —గుట్కాలు ఇచ్చి —రోజుకు వందిస్తుంటే —అరుస్తూ తిరుగుతున్నాడు నౌకరి లాగానే ఉందని.

'మీ నాయకుడు వాడేనా?' అన్నాడు.

'ఆఁ! వాడే మా నాయకుడు' అని, 'ఇగపోతా —మావోంళ్ళు పోతున్నరు. మందల గలవాల' అని సణుగుతూ —చరచరా నడిచాడు.

'వానికి నలభై అయిదేళ్ళు ఉన్నట్టుండది గదా! వాడు యువనేతేంది? అసలా దిక్కుమాలిన పార్టీలో 'నడికారు'లోపు మనుషులే లేరా?' అని ముక్కున వేలేసుకునే స్థితి. 'యువ నాయకుడే ఇట్టుంటే —అసలోడు 'నూరు'లో పడి, గుటుక్కుతో ఉన్నట్టా?' అనిపించి నవ్వొచ్చింది. పెద్దగా నవ్వాడు.

రాంపండు అప్పుడే ఎదురుగ వచ్చి 'ఏందో అంత నవ్వు?' అనడిగాడు.


'ఎటునుంచి ఊడిపడినవు? నీ కోసమే ఇంటిదనక పోయి వస్తున్న' అన్నాడు.

'ఆఁ! పచారీ కొట్టుదాక పోయి వస్తున్న'— అని 'ఏంది తోవన నిలబడ్డవు? దా! ఇంటికి పోదాం' అన్నాడు. తలూపాడు.

'రాంపండూ! ఈ యువజన నేత ఉన్నాడే వాడు సిగ్గు విడచి —నాకీ పదవి ఇవ్వమన్నా— కాళ్ళు పుచ్చుకు వదలకున్నా —మంచిపోర్లను తీస్కపోయి పెద్దోడి పక్కెక్కించినా —చేతనయినంత ముడుపిచ్చినా —ఇచ్చేటోడికి ఎంత ఇంగీతం లేకుంటెనో మనకిస్తడు అది! ఇది దేశాన ఉన్న పెద్ద పార్టీలలో ఒకటిగద! చూసే జనానికి —ఇది, బాగుండదు గద! ముప్ఫయి ముప్ఫయి అయిదుతో యువత నాయకత్వం ఖతం గావాల గద!

' బుచ్చిబాబు మనస్సునున్నది రాంపండుకు అర్థమైంది.

'బుచ్చిబాబూ! సిగ్గుపడేటందుకు, ఇవి 'దేశం' కోసమో —జనం భవిష్యత్తు బాగుండడం కోసమో —అవగాహనతో నడవాలనుకుంటున్న పార్టీలు కావు గదా! వీరి భావనంతా 'అధికారం', 'అందలం'. దాన్ని ఆబగా అనుభవించాలని ఉవ్విళ్ళూరడం. అంచేత జనానికి అరచేత వైకుంఠం చూపి వోటు వేయించుకోవాలి. అదేదో —ఆలోచన చేసుకొని —దేశంపైన పడతారు. వీళ్ళ బ్రతుకులు బాగుపడటానికి —ఒక్కసారి జనం పొరబాటున నమ్మినా చాలు గదా! రొట్టె విరిగి నేతిన పడతది. అదీగాక —ఈ యువ నేత గాని పార్టీలో —వెనకటిలెఖన సంస్థాగత ఎన్నికలూ గట్రా ఇప్పుడు లెవ్వు. అవి ఉంటే 'సీటు' మిగలదని —ఆపారు. కనుక —అధికారాన ఉన్నోడు తన వందిమాగదులకు —పదవుల్ని అప్పగించుకుంటాడు. కొందరేమో రాజకీయ బ్రోకర్ల ద్వారా —పెద్దాయనకు అంతో ఇంతో ముట్టజెప్పి —రాష్ట్ర పదవిని కొనుక్కుంటారు. జీవాల్ని కొనుక్కున్నట్టు. వాటిని ఈడకొచ్చి జిల్లాలవారీగా —జీవాల్ని కోసి పోగులు పెట్టి —అమ్ముకున్నట్టు అమ్ముకుంటరు. పదవి లేకపోతే బతకలేమనుకునేటోంళ్ళు చాలా మందిరి ఉన్నారు గనుక —పోటీలు పడి మరీ కొనుక్కుంటరు. 'మేకను గోస్తే —తోలూ తలకాయా మిగుల్తది కదా! వీనికిదిగాక —రాష్ట్ర పదవీ మిగుల్తది. దాన్నడ్డం పెట్టుకొని ఏదో ఒక పైరవీ చేసుకొని —సొమ్ములు దండుకుంటూ ఉండొచ్చు. అట్ల నెట్టుకొస్తుంటరు' అని నవ్విండు.



మహిళా మండలికి వచ్చిమాట్లాడుకుంటున్నారు. సావిత్రి సత్యవతి నాకు నా, నీ అనే భేదం లేదు. అంతా ఒక్కటే అందుకే నాకున్న ఆస్తినంతా పక్కవీధిలోని సన్యాసుల ఆశ్రమానికి రాసేస్తున్నాను అంది సావిత్రి.

'ఇంతమట్టుకు తెల్సిందిగానీ —ఈ కిరాయి పోరళ్ళ నేసుకొని, బత్తాలు నిత్యం ఇచ్చుకుంటూ ఈ తిరుగుళ్ళెందుకు?' అడిగిండు బుచ్చిబాబు. 'వాళిట్ల అరుసుకుంటూ బోతే జనానికి తెల్సెడిదేమిటి? అసలు దీన్నేమనుకుంటరు?' అన్నది అర్థంగాక.

'ఇదా! చెప్త. మొదట చందాలు వసూలుజేస్తడు. ఇదేదో గొప్ప 'చైతన్యయాత్ర' అయినట్టూ —ఇట్లాటిది మరొకడు చేపట్టలేవట్టూ బిల్డప్పు ఇచ్చి —వచ్చిన పైకంలో కూడా కొంత నొక్కేస్తడు. ఇప్పుడున్న ప్రభుత్వాన్ని విమర్శిస్తూ —ఆగిన చోటల్లా (అడ్వాన్సుగా పంపిన దండలను) దండలను వేయించుకొని —ఫోటోలు దిగి —పేపరోళ్ళకు చాయ్‌పానీ పోయించి —వార్తలు రాయించుకొని —ఈ కటింగులన్నింటినీ ఫైలు జేసి —పెద్దాయనకు పంపి —తమ పార్టీ కోసం ఎట్ల నానా తిప్పలు పడుతున్నదీ తెలుపుకుంటడు. జరిపిన యాత్రలపై పైసలిచ్చి సమీక్షలు చేయించుతడు. వాటిని పైకి పంపుతడు. ఆనక —ఏ ఎన్నికలో వచ్చినపుడు —నాకు టిక్కెట్టు పొందే అర్హత క్రింద —ఈ కట్టను వాడుకుంటడు. వామ్మో! నిజానికిదో 'దగామారి దొంగాట' దీన్నే 'రాజకీయం' అనే ఎదవాయత్వం నాయకత్వాన ఉండది. దేశం —జనం —వారి మంచి —అన్నది పోయి —రాజకీయం పేరిట దేశాన్ని భోంచేయడం —అన్నదిగా మార్చిన ఘనత ఇప్పటిదాకా పాలించిన పాలకులదే.'

'మరి నిరాహారదీక్షలూ —అవినీతిపై యుద్ధాలూ —జైలుభరోలూ —ఏంటి? వాళ్ళు ఎదవలని తెలుస్తానే ఉన్నది గదా! ఇంకా జనాన్ని నమ్మించాలనేనా ఈ తతంగం?'

'అవునయ్యా మగడా! అధికారంలోకి రావడానికి ఆడే చదరంగంలో భాగాలివి. ఊర్కే ఉంటే జనం పర్ని మరచిపోవచ్చును కూడా. కనుక మేము ఎటూ పోలేకున్నాం. శిఖండులలా బ్రతికే ఉంటాం. అని తెలుపుకొనడం తమ ఉనికిని కాపాడుకొనడం. వీటితో జనానికి బొత్తిగా ఒరిగేదేమీ ఉండదు. ఇంతెందుకు ఓ చిన్నమాట చెపుతా వినుకో. ఈ దేశంలో మొలతాడున్న ప్రతి అర్థమైన పార్టీకీ ఓ రైతు సంఘముండదిగదా! ఏ పార్టీ వోడన్నా గడచిన ఈ యాభై ఏళ్ళలో భూమిని గురించి గానీ, ప్రపంచానే జరుగుతున్న వ్యవసాయక ప్రగతిని గురించిగానీ, దాన్ని మనం ఎలా వాడుకోవాలని గానీ ఇక్కడి వనరుల అభివృద్ధి పండించే స్థితి గురించిగానీ ఒక్కసారన్నా చెప్పినోడున్నాడా? పైగా మనది వ్యవసాయ దేశం. ఇప్పటికి డెబ్బై పర్సెంటు జనం వ్యవసాయరంగాన ఆధారపడి ఉంది. దీనికో సమగ్ర వ్యవసాయ చట్టం ఉండాలి. ఉత్పత్తికి మినిమమ్ ధర నిర్ణయం జరగాలి. దలారీ చేతికి రైతును పట్టివ్వకూడదు అని చెప్పినోడు మచ్చుకు ఒక్కడున్నా ముక్కు నేలరాచుకుంటూ అని నవ్వి, ఒక్కొక్క పార్టీ జనాన్ని తమ పద్ధతిన మలుచుకుందామన్న ఒకేఒక్క భావన తప్ప ఇదొక దేశం —ఇది మనదేశం. దీని అభివృద్ధే మన పురోగతి అనుకునేవాడే లేడు. అంతా మాయ' అని నవ్వి —ఇది పరేషాన్ —నువ్వొచ్చిన పనేంటి?' అనడిగాడు. పద నా దగ్గర కూర్చునే మాటాడుకోచ్చుగదా! అన్నాడు బుచ్చిబాబు. రాంపండు ఇంటికెళ్ళి మంచం వాల్చుకుని కూర్చున్నాక వాళ్ళమ్మ చల్లటి మంచినీళ్ళిచ్చి పరామర్శించింది.


'ఆఁ' ఇక చెప్పు. అన్నాడు రాంపండు. వచ్చి ఎదురుగా కూర్చో? మాటాడలేకపోయాడు బుచ్చిబాబు. తెలీనిబాధ అతన్ని కొంచెం తికమక చేసింది. 'బుచ్చిబాబూ' బాధపడితే ఏమొస్తది. ఇప్పటి జనం తమనుబట్టి ఎవనికైనా నడవకత ప్పదు. కాలగమనాన నడకన మార్పులూ వస్తాయి. ఇగో! అడవి ఉందనుకో, అడికి ఖద్దరోళ్లు రారు. నక్సలైట్లో, టెర్రరిస్టులో, బందిపోట్లో ఉంటారు. భయం. అట్లా అని మన పశువుల్ని అడవికి తోలిరారు. వెనకటిలా ఇప్పుడు అడవిన ఆశ్రమాలూ, మునులూ తపోవనాలు లేవు. మొదట ఏదో ఒక మృగం నిన్ను వేటాడి నెత్తురు త్రాగి, నీ మాంసాన్ని పిల్లలకి వదిలేసి ఎముకలను అమ్మి నీ చర్మాన్ని డాలర్ల కోసం విదేశాలకంపుతారు. దేవుడునే వాడున్నా ఈ మతలబు తెల్సిన చావక తలబాదుకొని చావాల్సిందే!' అని పెద్దగా నవ్వి, 'నువ్వు మన గాంధీ సెంటర్ నుంచే గదా వచ్చింది. అనడిగాడు 'ఆఁ' అని తల ఊపాడు బుచ్చిబాబు.


వచ్చేప్పుడు గాంధీ తాత బొమ్మను సరిగ్గా చూసినవావా?' 'చూసినట్టుగానే ఉంది. అన్నట్టు తల ఆడించాడు బుచ్చిబాబు. సరిగ్గా చూస్తే ధర్మం, సత్యం గుర్తుకొస్తయిగదా!' అని పెద్దగ నవ్వి ఈ దేశానికి స్వతంత్రమొచ్చినప్పుడు ఆయన మీద ప్రేమకు తట్టుకొనలేక వేసిన విగ్రహమిది. ఆనక గాడ్సే దండంపెట్టి కాళ్ళకు మొక్కి కాల్చి చంపిన పాత్ర మనకు తెల్సుగదా!

తల ఊపాడు గొఱ్ఱెలా బుచ్చిబాబు.

'బుచ్చిబాబూ' ఇప్పుడా జాతిపిత గాంధీజీ చేతి నుండే కఱ్ఱ లేదు. ఎవరికేం అక్కరొచ్చి పీక్కొనిపోయారో తెలీదు. ఆయన కళ్ళజోడు లేదు. మొలన వేలాడుతున్న గడియారమూ లేదు. నెత్తినేమో పక్షులు రెట్ట వేస్తున్నాయి. ఆ బొమ్మ వెనకా ముందూ —ఇద్దరు బిక్షగాళ్ళు అడుక్కుంటూ కనిపించారు. 'ఇక్కడేంట్రా? అన్న మానవుడూ కనిపించలా, దేశాలెంటపడి నిత్యం చిప్పపుచ్చుకొని తిరిగే మన నేతలకు ఇది అంత సిగ్గుమాలి కనిపించదు. పైగా అవకాశం లేనిచోట పైసలు పుట్టించుకుంటున్నందుకు హర్షిస్తారు కూడా. బుచ్చిబాబూ, అసలిదంతా ఎందుకిలా దిగజారి నేలబారుకొచ్చిందనుకున్నా? మనలో వెఱ్ఱి తలలేసి ఉశ్చన్నీచాలు మరచిన స్వార్థచింతన ఎంతటి పనికిమాలిన వాడూ పార్టీ

సార్ మావిడకు ఒంట్లో బాగోలేదు ఈ రోజు సెలవుకావాలి అడిగాడు గుమాస్తా ఆఫీసర్ని.
అవును చెప్పడమే మరిచాను. ఇందాక మీ ఆవిడ ఫోన్ చేసింది. ఆవిడకు బాగానే ఉందిట. నువ్వు రావాల్సిన అవసరం లేదని చెప్పమంది అన్నాడు ఆఫీసర్ నవ్వుతూ...
సార్ నేనే అబద్ధం చెబుతున్నాననుకుంటున్నా. మీరు నాకంటే రెండాకులు ఎక్కువే చదివారు. నాకింకా పెళ్ళికాలేదు చెప్పాడు గుమాస్తా.




ఫోనులో మాట్లాడుకుంటున్నారు సూర్యం —సత్యం.
హలో నేను సూర్యాన్ని మాట్లాడుతున్నాను.
హలో సూర్యమా! నేను సత్యాన్ని ఏమిటి సంగతులు
ఏం లేదు సత్యం ఓ వందరూపాయలు అర్జంటుగా అవసరం వచ్చింది.
ఆఁ ఏంటి సరిగా వినిపించడం లేదు.
'వందరూపాయలు''
'ఏంటో అసలు వినిపించిచావడంలేదు''
అదేమిటండీ వినిపించడం లేదంటారూ! వందరూపాయలు కావాలని స్పష్టంగా వినిపిస్తుంటేనూ అంది ఆపరేటర్ కలగజేసుకుంటూ.
అలాగా తల్లీ ఆ వందేదో నువ్వే ఇచ్చేయి తక్కున ఫోను పెట్టేశాడు సత్యం.

'లేబులు'న పాలకుడైపోవాలనే దుష్టదురాశ. ఇది పోంది —సిద్ధాంతమూ లేదు. ఆచరణా పొసగదు. అదే మన ఈ 'గతి'కి కారణం. అని ఓ క్షణం ఆగి నేరానికీ —నేరప్రవృత్తికీ శిక్ష విధించగల సమాజమూ, పనినే మంచినీ గౌరవించే సమాజమూ ఉన్నప్పుడే మనం మనుషులుగా మిగులుతాం. మనిషిని కాచే సమాజమూ ఏర్పడతది. అప్పటిదాకా మనకీ కుక్కచావు తప్పదు' అని నవ్వాడు నాకిదంతా అయోమయంగా ఉందోయ్' అన్నాడు బుచ్చిబాబు.

ఉంటే ఉంది గానీ—అసలు నువ్వు వచ్చిన సంగతేంటోచెప్పు. అన్నాడు రాంపండు. 'చెపుతా' అంటూ లేచి నడుస్తూ 'రచ్చబండపై వారసత్వం నిలుపుకొనేందుకు ఇంత పతనం అవసరమా?' వద్దు వద్దుగాక వద్దు— 'అని సణుగుకొని. 'రాంపండు మళ్ళీ కలుస్తా' అని చకచకా వెళ్లిపోయాడు.

రాంపండుకు బుచ్చిబాబు బొత్తిగా అర్థంకా లేదు.

లేచి—ఇంట్లోకి నడుస్తూ 'అసలు ఏదీ అర్థం గాని దుస్థితిని తీసుకొచ్చారు 'ఛ' అనుకున్నాడు. ఎదురుగా వస్తున్న ఇల్లాలు. 'చెవి తెగిన మేకలలా అరుస్తూ వెళ్లిన గుంపును చూశారా? ఏంటటా? అనడిగింది.

ఎన్నికలొస్తున్నాయి గదా? ఎవని పాట్లు వాడు పడుతున్నాడు' అన్నాడు. పాలకులకు చేసినప్పుడు —సరిగా ఉంటే ఈ దిక్కుమాలిన పాట్లుండగదా! కుక్కతోక జాతిది. వాళ్ళని ఏ పట్టానా నమ్మడం తప్పు' అనుకుంటూ వంటగదిలోకి నడచింది. ఇంతలో స్కూలు నుంచి—పిల్లలొచ్చారు.

ఆగాడు

పెద్దోడు వీపున ఉన్న పుస్తకాల బరువును నేల పైకి దొర్లించి —ఎదురుగా వచ్చి— రాంపండు కళ్ళలోకి చూస్తూ 'డాడ్, చౌకులో ఉన్న గాంధీ తాత— ఏడుస్తున్నాడెందుకు?' ఆయనకా కళ్లెంట నీరు కనపడ్డది' అనడిగాడు. కళ్లు అదోలా త్రిప్పుతూ 'వర్షంగానీ పడి అలా అనిపించిందా? అట్లాటిదేం లేదుగదా! అంటూ బయటకొచ్చి చూశాడు. వర్షపుఛాయ కూడా లేదు. మరి ఆఁబ

ఆరామారావు లేదూ? వాడు నేనే గాంధీని నా ఆశయాలన్నీ గాంధీఆశయాలే అంటూ తిరుగుతున్నాడు... నన్నందరూ గౌరవించాలి అని తెగగోలచేస్తున్నాడు.

నేనే గాడ్సే అని కాల్చిపారేయకపోయావ్ అన్నాడు మూర్తి.



ఇట్టాటి, ఇంకెన్ని గుంపుల్ని చూడాల్సి వస్తుందోనని కంటతడిరాలేదుగదు 'అనిపించింది. ఆ వెంటనే 'ఛ—కంచుబొమ్మకు చెమ్మ రావడమేంటి? నా పిచ్చిగాని. 'అనుకొంటూ 'బాబు' వైపుమళ్ళాడు. వడక్కడలేదు. దీనికి నా వద్ద సమాధానం లేదని వదిలెళ్ళాడా? ఆఁ పసివెధవ! వానికెం తెలుస్తుంది. అనుకున్నాడు. ఆ వెంటనే 'నీకు తెల్సిందేమిటి?' అన్న పెద్ద ప్రశ్న ఎదురుపడింది.

ఓ చిన్న ఘటన, మన స్వతంత్ర పోరాటాన జరిగింది. ప్రస్థావించడం. ఈ ముగింపుకు సబబు' అనిపించింది —దేశాన్ని పాలించాలనే అభిలాష ఉన్నవారికి— ఉండాల్సిన ప్రాథమిక అర్హత లేమిటో అవగాహనకొస్తుంది.

1919న యుద్ధం ముగిసింది.

తెల్లవారుమనకు స్వపరిపాలన ఇస్తారనే ఆశ—దేశాన చిగిర్చింది. అప్పుడు— శ్రీ బాలగంగాధర తిలక్ మహాశయుని—ఓ కాంగ్రెస్ వాది ప్రశ్నించాడు.

'అయ్యా! మనకు స్వపరిపాలన వస్తే—ఏర్పడబోయే ప్రభుత్వాన తమరే శాఖ నిర్వహిస్తారు? అని

అందుకాయన నవ్వి, 'స్వరాజ్యమేవస్తే—మేం 'పూనా'లో ప్రారంభించిన పాఠశాలలో గణితశాస్త్ర అధ్యాపకునిగా చేరతాను' అన్నాడు.

ప్రశ్న అడిగిన వానికి ఆశ్చర్యమనిపించింది.

'స్వాతంత్ర్యం నా జన్మహక్కు' అని బ్రతుకంతా నిర్విరామంగా పోరాడిన ధీశాలి. మంత్రి మండలిలో చేరననడం, విడ్డూరంగా అనిపించి! తమరు పాలనా యంత్రాంగంలో ఎందురు చేరరు. దేశీయులు పైన మంచి అవగాహన ఉన్నవారు గదా! అని అడిగాడు.

"పరిపాలనా విభాగాని ఆరితేరిన వారు. దేశ పాలనకు అర్హురవుతారు' అని ' అయినా జాతిని నిర్మించే చోటు పాలన ఒక్కటే కాదు. విద్యాలయం అంటే నాకిష్టం నేను అక్కడికే వెడతాను. జాతిని. నిర్మాణాత్మకంగా తయారించడం నాకిష్టం. ఉత్తమ భారతీయన. తద్వారా మంచి జాతీయ భావన కల్గిన సమాజాన్ని రూపొందించే అవకాశం— విద్యాలయానవే దొరుకుతంది. అక్కడికే వెళతాను. ఉత్తమ పౌరుని రూపొందించే అవకాశం ఉపాధ్యాయుని చేతనే గదా ఉన్నది. మంత్రుల 'చేతిన' కారనుకుంటాను. అని నవ్వి వెళ్లిపోయాడు. రెండు చేతులెత్తి నమస్కరించి వెనుదిరిగాడు కాంగ్రెసు వాది.

అవాక్కయి నిల్చుండిపోయాడు రాంపండు. ఎప్పుడో కవి కాళోజి అన్నమాట 'బాపూ! ఒక చంప చరిస్తే మరో టివ్వడానికి మాకేం పిచ్చా! చాదస్తమా? అవన్నీ నాకే. ముబారక్' మనస్సున మెదిలింది.



విడాకుల కోసం కోర్టుకెక్కారు పార్వతి, పార్వతీశం
మీరు విడాకులెందుకు కోరుతున్నారు అడిగాడు జడ్జి పార్వతీశాన్ని.
ఏం చెప్పమంటారు సార్? మావిడకి మగాళ్ళంటేపిచ్చి నాకు ఆడవాళ్ళంటే పిచ్చి పొత్తుకుదిరి చావడం లేదు చెప్పాడు పార్వతీశం.

'బాపూ'

నవ్వు ఏత్తిన మొక్క. అర్థశతాబ్ది గడచినా
అందాల్ని పంచలేదు. సౌరభన్నీ నింపలేదు
ఆకలిని తీర్చలేదు. ఆదరువు నివ్వాలేదు.
పైగా—నీపేరే చెప్పుకొంటూ. నివ్వు కొక్కిరిస్తోంది.
నవ్వు మా కందించిన మంచిని సమాధి చేస్తున్నది.
అడుగడుగు కో గాంధారి కొడుకునుకంటున్నది.